TELTEL/12233

మన ప్రజాప్రతినిధి
దినపత్రిక

ప్రజా ప్రతినిధి NEWS టీ.వి

తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో మన ప్రజా ప్రతినిధి దినపత్రికకు, టీ.వి ఛానల్ కు జిల్లాల వారీగా, స్టాఫ్ రిపోర్టర్ మరియు మండలాలకు రిపోర్టర్స్, యాడ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను అనుభవం ఆసక్తి ఉన్నవారు సంప్రదించండి
7382966665
7382566600

ఎడిటర్ : జి.శ్రీనివాస్ సంపుటి : 2 సంచిక : 63 శుక్రవారం, డిసెంబర్ 27 2024, పేజీలు - 4 వెల : 2/-
https://epaper.manaprajaprathinidhi.com
PUBLISHED FROM : TELANGANA / ANDHRAPRADESH



## మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ కన్నుమూత

**న్యూఢిల్లీ,డిసెంబర్ 26:** భారతదేశ మాజీ ప్రధానమంత్రి డా.మన్మోహన్ సింగ్ తీవ్ర అస్వస్థతతో ఢిల్లీ ఎయిమ్స్‌లో చికిత్స పొందుతూ తుది శ్వాస విడిచారు.గొప్ప మేధావి, ఆర్థిక - విద్యావేత్త, నిడారంబరమైన జీవితం.15వ ప్రధాని డా.మన్మోహన్ సింగ్ భారత దేశానికి 17వ ప్రధాన మంత్రి.భారత జాతీయ కాంగ్రెస్ సభ్యుడైన మన్మోహన్ సింగ్ ప్రధాన మంత్రిగా 2004 మే 22లో బాధ్యతలు స్వీకరించి 201 4 మే 26 వరకు సేవలు అందించారు.1962లో ఆక్స్‌ఫర్డ్ విశ్వ విద్యా లయము నుండి డాక్టరేట్ పూర్తి చేశారు.1932 సెప్టెం బరు 26 (వయసు 92)పంజాబ్ (ఇప్పటి చక్వాల్, పాకిస్తాన్)లో జననం దేశంలో యూనిక్ ఆధార్, ఉపాధి హామీ పథకం, ఆర్ టిఐ రూ పకల్పన.ఎన్నో ఆర్థిక సంస్కరణలు చేశారు.1958లో గురుషరణ్ కౌర్తో వివాహమాడిన డా.సింహకు ముగ్గురు కుమా ర్తెలు.వాళ్ళు ముగ్గురూ మతాంతర వివాహాలే చేసుకోవడం విశేషం.

# మనమంతా కలసి పనిచేద్దాం రండి..

- తెలంగాణ అభివృద్ధిలో మీరూ భాగస్వాములు కండి
- మీపై సామాజిక బాధ్యత ఉందని గుర్తించండి
- డ్రగ్స్ తదితర సామాజిక దుర్మార్గాలపై పోరాడండి
- చిత్రపరిశ్రమ అభివృద్ధికి మంత్రివర్గ ఉపసంఘం ఏర్పాటు
- సినీ ప్రముఖులతో భేటీలో సిఎం రేవంత్ రెడ్డి వెల్లడి
- ప్రభుత్వంతో కలసి పనిచేస్తామన్న ఎఫ్‌డిసి ఛైర్మన్ దిల్ రాజు



**/హైదరాబాద్,డిసెంబర్26:** కలసి పనిచేద్దాం రండి..తెలంగాణ అభివృద్ధిలో మీరూ భాగస్వాములు కండి అని సిఎం రేవంత్ రెడ్డి చిత్రపరిశ్రమను ఆహ్వానించారు. సినీ పరిశ్రమలో సమస్యలు, ప్రస్తుత పరిస్థితుల నేపథ్యంలో తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. దీనిపై మంత్రివర్గ ఉపసంఘాన్ని ఏర్పాటు చేయనున్నట్లు సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. ఈ మేరకు అధికారులకు ఆయన సూచనలు చేశారు. సినీ పరిశ్రమ కూడా ఓ కమిటీని ఏర్పాటు చేసుకోవాలన్నారు. మంత్రివర్గ ఉపసంఘం సినీ పరిశ్రమకు చెందిన

వివరాలు 2లో



## చిల్డ్రన్స్ డేను మార్చాల్సిందే

- వీర బాల దివస్‌ను చిల్డ్రన్స్‌డేగా గుర్తించాలి
- కేంద్రమంత్రి కిషన్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు

**/హైదరాబాద్,డిసెంబర్26:** చిల్డ్రన్స్ డేను మార్చాల్సిందేనని, వీర బాల దివస్‌ను చిల్డ్రన్స్‌డేగా గుర్తించాలని, కేంద్రమంత్రి కిషన్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యాలయంలో వీర్ బాల్ దివస్ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. కేంద్రమంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి భారతీయ సాహసయోధులైన సాహిబ్‌జాదా జొరావర్ సింగ్, సాహిబ్‌జాదా ఫతే సింగ్‌లకు ఘన నివాళులర్పించి, వారి త్యాగాలను స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ ఎన్.రాంచందర్ రావు, పార్టీ సంస్థాగత ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కిషన్ రెడ్డి మాట్లాడుతూ.. 1500 ఏండ్ల క్రితం భారతీయత కోసం, ధర్మం కోసం పదవ సిక్కు గురువు శ్రీ గురు గోవింద్ సింగ్ కుమారులైన.. బాబా

వివరాలు 2లో

## బీఆర్ఎస్ నేత ఎర్రోళ్ల శ్రీనివాస్ అరెస్టు



**హైదరాబాద్,డిసెంబర్26:** బీఆర్ఎస్ సీనియర్ నేత, ఎస్సీ, ఎస్టీ కమిషన్ మాజీ చైర్మన్ ఎర్రోళ్ల శ్రీనివాస్‌ను పోలీసులు అరెస్ట్ చేశారు. ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి అరెస్టు సమయంలో దురుసుగా ప్రవర్తించారంటూ ఎర్రోళ్ల శ్రీనివాస్‌పై పోలీసులు కేసు నమోదుచేశారు. ఈనేపథ్యంలో గురువారం ఉదయం నోటీసులు ఇచ్చేందుకు మారేడ్‌పల్లిలోని ఆయన నివాసానికి టాస్క్‌ఫోర్స్ పోలీసులు చేరుకున్నారు. విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ కార్యకర్తలు పెద్ద ఎత్తున్న శ్రీనివాస్ నివాసానికి చేరుకున్నారు. పోలీసులతో వాగ్వాదానికి దిగారు. దీంతో ఎర్రోళ్ల శ్రీనివాస్‌ను అదుపులోకి తీసుకుని మాసబ్‌ట్యాంక్ పీఎస్‌కు తరలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం అన్యాయంగా, అక్రమంగా అరెస్టు చేస్తున్నదని విమర్శించారు. ప్రశ్నించిన వారిని కాంగ్రెస్ సర్కార్ వేధిస్తున్నదని ఆగ్రహం వ్యక్తంచేశారు. 14 ఏండ్లపాటు ఉద్యమంలో పాల్గొన్నానని, ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్‌గా పనిచేశానని చెప్పారు. తెల్లవారుజామున వచ్చి ఇంటి డోర్లు కొట్టడమేంటని ప్రశ్నించారు.



## మహారాష్ట్రలో ఓటర్ల జాబితా కుట్ర

- బిజెపి గెలుపు వెనక సిఇసి ఉంది
- బెళగావి సదస్సులో రాహుల్ ఆరోపణలు

**/బెంగళూరు,డిసెంబర్ 26:** మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల ఫలితాలపై కాంగ్రెస్ అగ్ర నేత, లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్‌గాంధీ సంచలన ఆరోపణలు చేశారు. బెళగావిలో జరిగిన సీడబ్ల్యూసీ సమావేశంలో రాహుల్ మాట్లాడారు. ఓటర్ల జాబితాలో కుట్ర జరిగిందని ఆరోపించారు. 2024 లోక్‌సభ ఎన్నికల తర్వాత మహారాష్ట్రలోని 118 అసెంబ్లీ నియోజకవర్గాల్లో 72 లక్షల మంది కొత్త ఓటర్లు చేరారని తెలిపారు. ఆ నియోజకవర్గాల్లో 102 స్థానాలను బీజేపీ గెలుచుకుందని వెల్లడించారు.

వివరాలు 2లో

## అటకెక్కిన ఆరు గ్యారంటీలు : కేటీఆర్

**/హైదరాబాద్,డిసెంబర్26:** ఆరు గ్యారంటీలు ప్రకటించి గద్దెనెక్కిన సీఎం రేవం త్‌రెడ్డి ఆరు గ్యారంటీలను కూడా అటకెక్కి ంచారని మాజీ మంత్రి కేటీఆర్ విమర్శించారు. బీఆర్ఎస్ సీనియర్ నేత, ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్‌గా పనిచేసిన ఎర్రోళ్ల శ్రీనివాస్‌ను అక్రమంగా అరెస్టుచేయడం దుర్మార్గమైన చర్య అని కేటీఆర్ అన్నారు. ఎన్నికల ప్రచారంలో దళిత, బహుజన వర్గాలకు కాంగ్రెస్ ఇచ్చిన హామీల అమలు కోసం బీఆర్ఎస్ తరఫున ప్రశ్నిస్తున్నందుకే ఎర్రోళ్లపై కక్షగట్టి అక్రమ కేసులతో వేధించాలని చూస్తున్నారు. కనీసం నోటీసు కూడా ఇవ్వకుండా తెల్లవారుజామున ఎర్రోళ్ల ఇంటికి వెళ్లి వారి కుటుంబసభ్యులను భయభ్రాంతులకు గురిచేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం. ఇందిరమ్మ రాజ్యంలో ఆరు గ్యారె ంటీలను అటకెక్కించి, ఏడో గ్యారెంటీగా ఎమరె ్జన్సీని ముఖ్యమంత్రి అమలుచేస్తున్నారు. ప్రజల్లో వెల్లువెత్తుతున్న వ్యతిరేకతను తట్టుకోలేక.. నిర్బంధం, అణచివేతతో బీఆర్ఎస్ గొంతునొక్కే



విఫల యత్నం చేస్తున్నారు. రోజురోజుకూ పెరిగిపోతున్న నేరాల నియంత్రణలో పూర్తిగా చేతిలెత్తేసి, ప్రధాన ప్రతిపక్షాన్ని ఎలా నియంత్రించాలనే దానిపైనే సర్వశక్తులు ఒడ్డుతున్నారు. అక్రమంగా అరెస్టుచేసిన ఎర్రోళ్ళ శ్రీనివాస్ ను వెంటనే విడుదల చేయాలి. తప్పుడు కేసులతో రాజకీయ ప్రత్యర్థులను భయపెట్టాలని చూసే విష సంస్కృతికి చరమగీతం పాడాలి. బీఆర్ఎస్ పార్టీకి కేసులు కొత్తకాదు, అరెస్టులు అంత కన్నా కాదు.. ఆత్మగౌరవ పోరాటాలతో సాధించుకున్న తెలంగాణలో ఇలాంటి బెదిరింపు చర్యలకు భయపడే వారెవరూ లేరంటూ కేటీఆర్ ట్వీట్ చేశారు.

## అక్రమ అరెస్టులతో రేవంత్‌రెడ్డి పాలన

- రాష్ట్రంలో ప్రజాస్వామ్యానికి భంగం : హరీశ్‌రావు



**/హైదరాబాద్,డిసెంబర్26:** సీఎంగా రేవంత్‌రెడ్డి అయిన తరువాత నుంచి అక్రమ అరెస్టులు పెరిగాయని, అక్రమ అరెస్టులతో ప్రజాస్వామ్యానికి తూట్లు పొడుస్తున్నాడని మాజీ మంత్రి తన్నీరు హరీశ్‌రావు విమర్శించారు. బీఆర్ఎస్ సీనియర్ నేత, ఎస్సీ, ఎస్టీ కమిషన్ మాజీ చైర్మన్ ఎర్రోళ్ల శ్రీనివాస్ అరెస్టును సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు తీవ్రంగా ఖండించారు. ఉదయాన్నే పోలీసులు ఇంటి వద్దకు వచ్చి అక్రమ అరెస్టు చేయడం దుర్మార్గమని ఆగ్రహం వ్యక్తం చేశారు. కుటుంబ సభ్యులకు కనీస సమాచారం ఇవ్వకుండా, ఎలాంటి నోటీసు లేకుండా అరెస్ట్ చేయడం పూర్తిగా అప్రజాస్వామికమన్నారు. ఇది ఇందిరమ్మ రాజ్యమా.. పోలీస్ రాజ్యమా? అంటూ ఎక్స్ వేదికగా ఫైర్ అయ్యారు. అడిగితే అరెస్టులు.. ప్రశ్నిస్తే కేసులు.. నిలదీస్తే బెదిరింపులు అంటూ విరుచుకుపడ్డారు. ప్రజాస్వామ్య పాలన అని డబ్బా కొడుతూ, రాక్షస పాలన కొనసాగిస్తున్నారన్నారు. సెలవు రోజుల్లో కావాలని బీఆర్ఎస్ నేతలను అరెస్ట్ చేస్తూ సీఎం నియంతలా వ్యవహరిస్తున్నారని వ్యాఖ్యలు చేశారు. హోం మంత్రిగా శాంతి భద్రతల నిర్వహణలో విఫలమైన రేవంత్ రెడ్డి, బీఆర్ఎస్ కార్యకర్తలను వేధించడంపైనే దృష్టి పెట్టారన్నారు. ఈ పైశాచిక ఆనందం ఎక్కువ కాలం నిలవదన్నారు. సీఎం రేవంత్ రెడ్డి, మీ పిట్ట బెదిరింపులు, అక్రమ కేసులకు భయపడే వారు మేము కాదని గుర్తుంచుకోండి. తెలంగాణ సమాజమే మీకు తగిన బుద్ధి చెబుతుందని హరీశ్‌రావు ట్వీట్ చేశారు.

## న్యూ ఇయర్ వేడుకలకు అనుమతి తప్పనిసరి

- విశాఖ పోలీస్ కమిషనర్ ఆదేశాలు జారీ

**/హైదరాబాద్,డిసెంబర్26:** ప్రపంచం మొత్తం 2024కి గుడ్‌బై చెప్పి.. 2025కి ఆహ్వానం పలికేందుకు సిద్ధం అవుతోంది.. అయితే, న్యూ ఇయర్ వేడుకలు జరిగే సమయంలో.. ఆయా సిటీల్లో ఎక్కడిక్కడ పోలీసులు పలు ఆంక్షలు విధిస్తున్నారు. డిసెంబర్ 31వ తేదీ అర్ధరాత్రి సమయంలో ఆంక్షలు పెడుతున్నారు. న్యూ ఇయర్ వేడుకల కోసం ప్రత్యేకంగా గైడ్‌లైన్స్ రూపొందిస్తున్నారు.. ఇక, న్యూ ఇయర్ వేడుకలకు సాగర నగరం వైజాగ్ ముస్తాబవుతుండగా.. న్యూ ఇయర్ వేడుకలకు సంబంధించి పోలీస్ కమిషనర్ గైడ్‌లైన్స్ విడుదల చేశారు .. ఇవెంట్స్ నిర్వహించాలనుకునే వారి నుండి దరఖాస్తులకు ఆహ్వానించారు.. అయితే, అనుమతి లేకుండా ఈవెంట్స్ నిర్వహిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు హోటల్స్, క్లబ్‌లు, పబ్‌ల నిర్వహణలు అర్ధరాత్రి 1 గంట వరకు మూసేయాలని ఆదేశాలు జారీ చేశారు విశాఖ పోలీస్ కమిషనర్.. ఇక, ఈవెంట్స్ నిర్వహించే వారు.. ఎంట్రీతో పాటు.. ఎగ్జిట్ పాయింట్స్ లో సీసీ కెమెరాలు కచ్చితంగా ఏర్పాటు చేయాలని ఆదేశించారు.. మాదక ద్రవ్యాలు, మత్తు పదార్థాలు వాడితే నిర్వాహకులపై కఠిన చర్యలు తప్పవని వార్నింగ్ ఇచ్చారు.. ఇక, నోవోటేల్ హోటల్ జంక్షన్, ఆర్‌కె బీచ్ , భీమిలి, గాజువాక, పెందుర్తి పరిసరాల్లో 'షీ-టీమ్స్' లను ఏర్పాటు చేయనున్నారు.. మద్యం తాగి వాహనం నడిపితే రూ. 10,000 జరిమానా లేదా 6 నెలల జైలుశిక్ష తప్పదని.. డ్రైవింగ్ లైసెన్స్ 3 నెలలు కాలం పాటు లేదా శాశ్వతంగా సస్పెండ్ చేయబడుతుందని కమిషనర్ ఆఫ్ పోలీస్ శంఖబ్రత బాగ్చి పేర్కొన్నారు.



# చిల్డ్రన్స్ డేను మార్చాల్సిందే

(మొదటి పేజీ తరువాయి)

జోరావర్ సింగ్, బాబా ఫతే సింగ్ బలిదానమయ్యారని తెలిపారు. డిసెంబర్ 26ను వీర్ బాల్ దివస్‌గా గుర్తించడం వారి త్యాగానికి, ధైర్యానికి ఘన నివాళి అని అన్నారు. భారతీయ జనతా పార్టీ తరఫున, తెలంగాణ ప్రజల తరఫున ఆ వీరపుత్రులకు ఘన నివాళు లర్పిస్తున్నామని కిషన్ రెడ్డి తెలిపారు. వారిద్దరు సిక్కుల పథానికి, ధర్మానికి అంకితమై తమ ప్రాణాలను అర్పించి చిన్న వయసులోనే అమరులైన వీరులు అని కొనియాడారు. మన దేశంలో ప్రతి సంవత్సరం నవంబరు 14న బాలల దినోత్సవం జరుపుకుంటాం.. అదేవిధంగా డిసెంబరు 26న వీర్ బాల్ దివస్ వేడుకలు జరుపుకుంటున్నామని అన్నారు. ప్రధానమంత్రి మోడీ వీర్ బాల్ దివస్‌ను యావత్ భారతదేశానికి స్ఫూర్తిదాయకంగా నిర్వహించాలని పిలుపునిచ్చారని పేర్కొన్నారు. డిసెంబరు 2022లో సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో వీర్ బాల్ దివస్ కార్యక్రమాలు మొదటి సారిగా నిర్వహించబడ్డాయని కేంద్రమంత్రి తెలిపారు. సాహిబ్‌జాదా జోరావర్ సింగ్, సాహిబ్‌జాదా ఫతే సింగ్‌ల ధైర్యం, త్యాగాలకు నివాళి అర్పించడం జరిగిందని కిషన్ రెడ్డి పేర్కొన్నారు. ఇదిలా ఉంటే.. నవంబర్ 14 బాలల దినోత్సవం జరుపుకుంటున్నాం.. ఆ రోజుకు బాలల దినోత్సవం జరుపుకోవడానికి సంబంధం లేదని అభిప్రాయపడ్డారు. మార్చాల్సిన అవసరం ఉంది.. డిసెంబర్ 26 చిల్డ్రన్ డే జరుపుకోవడానికి సరైన రోజని కిషన్ రెడ్డి వెల్లడించారు.

# మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మృతి పట్ల తీవ్ర ద్రిగ్భాంతి వ్యక్తం చేసిన మంత్రి పొన్నం ప్రభాకర్

**/హైదరాబాద్,డిసెంబర్26:** మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మరణం పట్ల రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తీవ్ర ధ్రిగ్భాంతి వ్యక్తం చేశారు. 15 వ లోక్ సభ లో ఆయన ప్రధాని గా నేను లోక్ సభ సభ్యుడిగా ఉన్నప్పుడు ఆయన తో కలిసి అనేక సమావే శాల్లో పాల్గొన్నానని గుర్తు చేసుకున్నారు. మన్మోహన్ సింగ్ గొప్ప రాజనీతిజ్ఞుడు భారత ఆర్థిక వ్యవస్థలు నిలదొక్కుకోవడానికి ఆయన ఎన్నో సంస్కరణలు చేశారని మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు. 2004 - 14 మధ్య దేశ ప్రధాని గా ఆయన ఎన్నో సేవలు చేశారని ఉపాధి హామీ , సమాచార హక్కు చట్టం తదితర చట్టాలు తెచ్చి దేశ రూపురేఖలు మార్చారని మంత్రి పొన్నం ప్రభాకర్ గుర్తు చేసుకున్నారు. 10 సంవత్సరాలు ప్రధాని గా చేసిన అత్యంత నిరడంబరుడుగా ఉండేవారని గుర్తు చేసుకున్నారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో మన్మోహన్ సింగ్ పాత్ర మరవలేనిది అని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మరణం పట్ల తీవ్ర ద్రిగ్భాంతి వ్యక్తం చేస్తూ ప్రగాఢ సంతాపాన్ని తెలిపారు .వారి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు.

# గ్రూప్ -1 అభ్యర్థులకు తెలంగాణ హైకోర్టు షాక్

**హైదరాబాద్,డిసెంబర్26:** గ్రూప్ -1 అభ్యర్థులకు తెలంగాణ హైకోర్టు షాకిచ్చింది. గ్రూప్-1 అభ్యర్థుల పిటిషన్‌ను హైకోర్టు ధర్మాసనం కొట్టివేసింది. రిజర్వేషన్లతో పాటు పలు అంశాలపై హైకోర్టును గ్రూప్-1 అభ్యర్థులు ఆశ్రయించారు. వారి పిటిషన్‌పై గురువారం హైకోర్టులో విచారణకు వచ్చింది. ఇప్పటికే గ్రూప్-1 పరీక్షలు పూర్తి అయ్యాయి. దీంతో రిజర్వేషన్లు తేలేంత వరకు గ్రూప్-1 ఫలితాలను ఆపాలంటూ దాఖలు చేసిన పిటిషన్‌ను హైకోర్టు కొట్టివేసింది.

# అల్పపీడనం ప్రభావంతో పలు ప్రాంతాల్లో వర్షం



**హైదరాబాద్,డిసెంబర్26:** అల్పపీడనం ప్రభావంతో హైదరాబాద్‌లోని పలు ప్రాంతాల్లో గురువారం మోస్తరు వర్షం కురిసింది. వివిధ పనులపై బయటకు వచ్చిన వాహనదారులు, ప్రయాణికులు ఇబ్బందులు పడ్డారు. నగరంలోని సికింద్రాబాద్, తిరుమలగిరి, జూబ్లీహిల్స్, బంజారాహిల్స్, అమీర్‌పేట, బోరబ ండ, కూకట్‌పల్లి, బాచుపల్లి, తార్నాక, కోఠి, నాంపల్లి, హిమా యత్ నగర్ తదితర ప్రాంతాల్లో వర్షానికి జనం తడిసి ముద్ద య్యారు. వర్షానికి తోడు చలి తీవ్రత కూడా పెరగడంతో ఇళ్ల నుం చి బయటకురావాలంటేనేప్రజలు ఇబ్బంది పడుతున్నారు.

# మనమంతా కలసి పనిచేద్దాం రండి..

(మొదటి పేజీ తరువాయి)

పలు అంశాలపై అధ్యయనం చేయనుంది. రానున్న రోజుల్లో ఇండస్ట్రీ అభివృద్ధికి చేపట్టాల్సిన చర్యలు, అదనపు షోల నిర్వహణకు సంబంధించిన మార్గదర్శకాలు, టికెట్ రేట్ల పెంపుపై నివేదిక రూపొందించి ప్రభుత్వానికి అందజేయనుంది. దానికి అనుగుణంగా రాష్ట్ర ప్రభుత్వం కార్యాచరణ చేపట్టనుంది. సినీ పరిశ్రమ కూడా ఓ కమిటీని ఏర్పాటు చేసుకోవాలని సీఎం సూచించిన నేపథ్యంలో ఇండస్ట్రీ ప్రముఖులు తమ సూచనలను ఉప సంఘం దృష్టికి తీసుకెళ్లనున్నారు.తెలుగు సినిమా ఇండస్ట్రీ అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని.. సినిమా పరిశ్రమ సమస్యలపై మంత్రివర్గ ఉపసంఘం ఏర్పాటు చేస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. గురువారం బంజారాహిల్స్‌లోని పోలీస్ కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో ఎఫ్‌డీసీ ఛైర్మన్ దిల్ రాజు నేతృత్వంలో సినీ ప్రముఖులు సిఎం రేవంత్ ను కలిశారు. ఈ సందర్భంగా రేవంత్ మాట్లాడుతూ.. సినీ పరిశ్రమకు చెందిన పలు అంశాలపై మంత్రివర్గ ఉపసంఘం అధ్యయనం చేస్తుందని చెప్పారు. రానున్న రోజుల్లో ఇండస్ట్రీ అభివృద్ధికి చేపట్టాల్సిన చర్యలపై నివేదిక రూపొందించి సర్కార్ అందజేయనున్నట్లు తెలిపారు. తెలంగాణ రైజింగ్‌లో ఇండస్ట్రీ సోషల్ రెస్పాన్స్‌బిలిటీతో ఉండాలని చెప్పారు. డ్రగ్స్ క్యాంపెయిన్, మహిళా భద్రత క్యాంపెయిన్‌లో చొరవ చూపాలని, టెంపుల్ టూరిజం, ఎకో టూరిజంను ప్రమోట్ చేయాలని సిఎం సూచించారు. ఈ క్రమంలో సినీ పరిశ్రమను ప్రోత్సహించడమే తమ ముఖ్య ఉద్దేశమని రేవంత్‌రెడ్డి అన్నారు. ఇండస్ట్రీ సమస్యల పరిష్కారానికి తమ ప్రభుత్వం సహకారం అందిస్తుందని భరోసానిచ్చారు. సినీ ప్రముఖులతో సీఎం భేటీ గురువారం జరిగింది. ఈ సందర్భంగా తెలంగాణ అభివృద్ధిలో సినీ పరిశ్రమ సామాజిక బాధ్యతతో ఉండాలని ముఖ్యమంత్రి సినీ పెద్దలకు సూచించారు. బంజారాహిల్స్‌లోని పోలీస్ కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో ఎఫ్‌డీసీ ఛైర్మన్ దిల్‌రాజు ఆధ్వర్యంలో సుమారు 50 మంది సీఎంతో సమావేశమయ్యారు. ఈ భేటీకి డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, డీజీపీ జితేందర్ తదితరులు హాజరయ్యారు. సంధ్య థియేటర్ వద్ద తొక్కిసలాట, అల్లు అర్జున్ అరెస్ట్ అనంతర పరిణామాల నేపథ్యంలో దీనికి ప్రాధాన్యం ఏర్పడింది. సమావేశం ప్రారంభంలో సంధ్య థియేటర్ తొక్కిసలాట ఘటనకు సంబంధించిన వీడియోను సినీ ప్రముఖుల ఎదుట సీఎం ప్రదర్శించారు. అనంతరం పలువురు సినీ పెద్దలు తమ అభిప్రాయాలను ముఖ్యమంత్రితో పంచుకున్నారు. అభిమానుల్ని కంట్రోల్ చేసుకోవాల్సిన బాధ్యత సెలబ్రిటీలదే. తెలంగాణ అభివృద్ధిలో పరిశ్రమ సామాజిక బాధ్యతతో వ్యవహరించాలి. మాదకద్రవ్యాల నియంత్రణపై అవగాహన, మహిళా భద్రతపై ప్రచారంలో సినీ ప్రముఖులు చొరవ చూపాలి. ఆలయ పర్యటకం, ఎకోటూరిజంను ప్రచారం చేయాలి. ఇన్వెస్ట్‌మెంట్ల విషయంలోనూ ఇండస్ట్రీ సహకరించాలి. ఇకపై బౌన్సర్ల విషయంలో సీరియస్‌గా ఉంటాం' అని ముఖ్యమంత్రి రేవంత్ తేల్చి చెప్పారు. సినీ పరిశ్రమ సమస్యలను ప్రముఖులు మా దృష్టికి తెచ్చారు. అనుమానాలు, అపోహలు, ఆలోచనలు పంచుకున్నారు. మా ప్రభుత్వం ఇండస్ట్రీకి ఎల్లప్పుడూ అండగా ఉంటుంది. సినీ పరిశ్రమను ప్రోత్సహించడమే మా ముఖ్య ఉద్దేశం. 8 సినిమాలకు మా ప్రభుత్వం స్పెషల్ జీవోలు ఇచ్చింది. పుష్ప సినిమాకు పోలీసు గ్రౌండ్ ఇచ్చాం. తెలుగు ఇండస్ట్రీకి ఒక బ్రాండ్ సృష్టించాలనే ఈ నిర్ణయం తీసుకున్నాం. ఐటీ, ఫార్మాతో పాటు మాకు ఈ రంగం కూడా ముఖ్యమే. తెలంగాణలో అవార్డులు ఇవ్వడం లేదని తెలిసి గద్దర్ అవార్డును తీసుకొచ్చాం. ప్రభుత్వానికి, పరిశ్రమకు మధ్యవర్తిగా ఉండాలని దిల్ రాజును ఎఫ్‌డీసీ ఛైర్మన్‌గా నియమించాం. సినీ పరిశ్రమ సమస్యల పరిష్కారం కోసం మంత్రివర్గ ఉపసంఘం ఏర్పాటు చేశాం. పరిశ్రమ కూడా కమిటీని ఏర్పాటు చేసుకోవాలి. హాలీవుడ్, బాలీవుడ్ హైదరాబాద్ వచ్చేలా చర్యలు తీసుకుంటున్నాం. నగరంలో పెద్ద సదస్సులు నిర్వహించి ఇతర సినీ పరిశ్రమలను ఆకట్టుకునే ప్రయత్నం చేస్తున్నాం. యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ ఏర్పాటు చేసి ఉపాధి అవకాశాలు మెరుగు పరుస్తున్నాం. అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్లను ఏర్పాటు చేసి నైపుణ్యాలను పెంచి ఉద్యోగాలు కల్పిస్తున్నాం. ఇండస్ట్రీకి ఏం చేసినా కాంగ్రెస్ ప్రభుత్వాలే చేశాయి. ఆ వారసత్వాన్ని మేమూ కొనసాగిస్తాం. తెలుగు పరిశ్రమ తెలుగుకే పరిమితం కాకుండా అంతా కలిసి అభివృద్ధి చేద్దాం' అని సీఎం వివరించారు. సినీ పరిశ్రమ అభివృద్ధి, సమస్యల పరిష్కారానికి ప్రజా ప్రభుత్వ సహకారం ఉంటుందని.. ఆ మేరకు సినీ ప్రముఖులకు భరోసా ఇచ్చినట్లు ఆ తర్వాత ముఖ్యమంత్రి 'ఎక్స్'లో పోస్ట్ చేశారు. ఈ సందర్భంగా నాగార్జున మాట్లాడుతూ.. 'ప్రభుత్వం మూలధన పెట్టుబడులు కల్పిస్తేనే మన సినీ పరిశ్రమ ప్రపంచ స్థాయికి ఎదుగుతుంది. హైదరాబాద్ ప్రపంచ సినిమా రాజధాని కావాలనేదే మా కోరిక. యూనివర్సల్ లెవల్‌లో స్టూడియో సెటప్‌లు ఉండాలి' అని తెలిపారు. మర్రి చెన్నారెడ్డి, అక్కినేని వల్లే పరిశ్రమ హైదరాబాద్‌కు వచ్చిందని దర్శకుడు త్రివిక్రమ్ చెప్పారు. 'తెలంగాణలో అద్భుతమైన పర్యటన ప్రదేశాలున్నాయి. ఇంటర్నేషనల్ ఫిల్మ్ ఫెస్టివల్‌ను హైదరాబాద్‌లో నిర్వహించాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాం. అందరు సీఎంలూ పరిశ్రమను బాగానే చూసుకున్నారు. ఈ ప్రభుత్వం కూడా మాకు ప్రోత్సాహం అందిస్తోంది. దిల్‌రాజును ఎఫ్‌డీసీ ఛైర్మన్‌గా నియమించడం హర్షణీయం అని దర్శకుడు రాఘవేంద్రరావు అన్నారు. 'నేను చిన్నప్పటి నుంచి పరిశ్రమను చూస్తున్నా. హైదరాబాద్‌ను మరో స్థాయికి తీసుకెళ్లాలి. చిన్న చిన్న విషయాలను పట్టించుకోవద్దని నిర్మాత శ్యాంప్రసాద్ రెడ్డి అన్నారు. సంధ్య థియేటర్ ఘటన మమల్నీ ఎంతగానో బాధించింది. ఎన్నికల ఫలితాల మాదిరిగానే సినిమా రిలీజ్ ఫస్ట్‌డే ఉంటుంది. సినిమా రిలీజ్‌లో పోటీ వల్లే ప్రమోషన్ కీలకంగా మారింది. ప్రపంచ వ్యాప్తంగా సినిమాలు విడుదలవుతున్నందున విస్తృతంగా ప్రమోషన్లు చేస్తున్నాం అని మురళీ మోహన్ అన్నారు. ప్రభుత్వంపై మాకు పూర్తి నమ్మకం ఉంది. ప్రభుత్వం సాయంతోనే ఆ రోజుల్లో సినీ పరిశ్రమ చెన్నై నుంచి హైదరాబాద్‌కు వచ్చింది. నెట్‌ఫ్లిక్స్, అమెజాన్ సహా అన్ని ఏజెన్సీలకు హైదరాబాద్ కేరాఫ్ అడ్రస్‌గా ఉండాలి. నగరాన్ని ఇంటర్నేషనల్ ఫిల్మ్ డెస్టినేషన్‌గా చేయాలనేది మా కల అని నిర్మాత దగ్గుబాటి సురేశ్ బాబు అన్నారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో సమావేశం అనంతరం ఎఫ్‌డీసీ ఛైర్మన్ దిల్ రాజు మీడియాతో మాట్లాడారు. సీఎంతో చర్చించిన విషయాల గురించి తెలియజేశారు. తెలుగు చిత్ర పరిశ్రమ అభివృద్ధే ఈ మీటింగ్ ముఖ్య ఉద్దేశం అని అన్నారు. తెలుగు సినిమా స్థాయిని పెంచేందుకు ముఖ్యమంత్రి తమకు కొన్ని విషయాల్లో దిశా నిర్దేశర చేశారని చెప్పారు. ఇటీవలి కాలంలో పరిశ్రమ, ప్రభుత్వం మధ్య దూరం ఏర్పడిందనే ప్రచారం జరిగిందని, అదంతా కేవలం అపోహ మాత్రమేనని స్పష్టం చేశారు. త్వరలోనే మరోసారి ముఖ్యమంత్రితో భేటీ అవుతామని చెప్పారు. తెలుగు సినీ పరిశ్రమ పట్ల తనకు ఉన్న విజన్‌ను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాతో పంచుకున్నారు. తెలుగు సినిమాను ప్రపంచవ్యాప్తంగా అభివృద్ధి చేయడానికి ప్రభుత్వం, పరిశ్రమ కలిసి పనిచేయాలనే దానిపై ఆయన చర్చించారు. అందుకు అనుగుణంగా మేమంతా కలిసి వర్క్ చేస్తాం. ఇండియన్ సినిమా వాళ్లే కాకుండా హాలీవుడ్ వాళ్లు కూడా హైదరాబాద్‌లో షూటింగ్స్ చేసుకునేలా ఎలాంటి సౌకర్యాలు ఏర్పాటు చేయాలనే విషయంపై చర్చించారు. దానిపై చిత్రపరిశ్రమ మొత్తం మరోసారి చర్చించుకుని ఎఫ్‌డీసీ ద్వారా ఆయనకు సలహాలు, సూచనలు ఇస్తాం. హైదరాబాద్‌ను సినిమా ఇండస్ట్రీకి ఇంటర్నేషనల్ హబ్‌గా మార్చేందుకు అడుగులు వేస్తాం. డ్రగ్స్ విషయంలో ప్రభుత్వానికి సహకరిస్తాం. ఈ మధ్య జరిగిన కొన్ని అనివార్య సంఘటనల వల్ల పరిశ్రమ, ప్రభుత్వం మధ్య దూరం పెరిగిందనే ప్రచారం జరుగుతోంది. అది అపోహ మాత్రమే. ఎఫ్‌డీసీ ఛైర్మన్‌గా నేను బాధ్యతలు తీసుకుని వారం రోజులు అయింది. యూఎస్ వెళ్లి రాగానే ముఖ్యమంత్రిని కలిశాను. ఇండస్ట్రీ అభివృద్ధి మాత్రమే ఇక్కడ విషయం. బెనిఫిట్ షోలు, టికెట్ రేట్లు అనేది చిన్న విషయం. అది ముఖ్యం కాదు. ఇంటర్నేషనల్‌గా తెలుగు చిత్రపరిశ్రమను అభివృద్ధి చేయడం అనేది అజెండా' అని దిల్ రాజు తెలిపారు.

# మహారాష్ట్రలో ఓటర్ల జాబితా కుట్ర

(మొదటి పేజీ తరువాయి)

ఓటర్ల జాబితాలో మార్పులు కారణంగానే బీజేపీ ఎన్ని స్థానాలు గెలుచుకుందని పేర్కొన్నారు. మహారాష్ట్ర ఫలితాల వెనుక సీఈసీ పాత్ర అనుమానా స్పదంగా ఉందని ధ్వజమెత్తారు. మహారాష్ట్ర ఎన్నికల ఫలితాలపై కాంగ్రెస్ ప్రతినిధి బృందం.. ఎన్నికల సంఘాన్ని కలిసి ఆందోళన వ్యక్తం చేసింది. ఓటర్ల జాబితాలోని వ్యత్యాసాలను, ఓటర్ల సంఖ్య అసాధారణంగా పెరగడాన్ని ఎత్తి చూపించింది. లోక్‌సభ ఎన్నికల తర్వాత 47 లక్షల మంది ఓటర్లు కొత్తగా చేరారని చేపించింది. అయితే కాంగ్రెస్ ఆరోపణలను ఈసీ తోసిపుచ్చింది. కేవలం 2 శాతం మందే కొత్తగా చేరారని తెలిపింది. కొత్త ఓటర్లంతా 18–19 వయసు వారని పేర్కొంది.మహారాష్ట్రలో మొత్తం 288 అసెంబ్లీ స్థానాలు ఉన్నాయి. మహాయుతి కూటమి 230 స్థానాలు గెలుచుకుంది. బీజేపీ 132, శివసేన 57, ఎన్సీపీ 41 స్థానాలు గెలుచుకుంది. కాంగ్రెస్ కేవలం 16 స్థానాలే గెలుచుకుంది. కాంగ్రెస్ సీనియర్ నేత, మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ (92) (ఓజీనిపనీఠజీని ఞాతినిణఠ) తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. ఆయన ఆరోగ్యం క్షీణించడంతో దిల్లీ ఎయిమ్స్‌కి తరలించారు. ప్రస్తుతం ఆయన ఆరోగ్యం అత్యంత విషమ ంగా ఉన్నట్లు తెలుస్తోంది. కాంగ్రెస్ ఎంపీ ప్రియాంక గాంధీ, పలువురు కాంగ్రెస్ నేతలు ఆస్పత్రి వద్దకు చేరుకున్నారు. తాజా పరిస్థితుల నేపథ్యంలో ఎయిమ్స్ వద్ద భద్రతను పెంచారు. ప్రస్తుతం మన్మోహన్ సింగ్‌ను అత్యవసర విభాగంలో ఉంచి చికిత్స అందిస్తున్నట్లు సమాచారం. దేశంలో ఎన్నో ఆర్థిక సంస్కరణలు చేపట్టిన వ్యక్తిగా నిలిచిన మన్మోహన్ సింగ్.. అక్టోబర్ 1991లో తొలిసారి రాజ్యసభలో అడుగుపెట్టారు. 1991 నుంచి 1996 వరకు పీవీ నరసింహారావు ప్రభుత్వం లో ఆర్థిక మంత్రిగా పని చేసిన ఆయన.. ఆ తర్వాత 2004 నుంచి 2014 వరకు పదేళ్ల పాటు భారత ప్రధానిగా సేవలందించారు. దేశాన్ని సుదీర్ఘకాలంపాటు పాలించిన ప్రధానుల్లో ఒకరిగా నిలిచారు.

# శాంతిభద్రతల్లో రాజీపడే ప్రసక్తే లేదు

- అభిమానులను కంట్రోల్ చేయాల్సిన బాధ్యత సెలబ్రిటీలదే
- బెనిఫిట్ షోలకు అనుమతి ఇచ్చేదే లేదు : సీఎం రేవంత్‌రెడ్డి



**హైదరాబాద్,డిసెంబర్26:** శాంతి భద్రతల విషయంలో రాజీ పడే ప్రసక్తే లేదని, అభిమానులను నియంత్రించాల్సిన బాధ్యత సెలబ్రిటీలదేనని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. ఇకపై బౌన్సర్లపై విషయంలో సీరియస్‌గా ఉంటామన్నారు. టికెట్ల పెంపు, బెనిఫిట్ షోలకు అనుమతి ఇచ్చేది లేదని తేల్చిచెప్పారు. అసెంబ్లీలో చేసిన ప్రకటనకే కట్టుబడి ఉంటామ న్నారు. హైదరాబాద్ బంజారాహిల్స్‌లోని కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో సినీ ప్రముఖులతో సీఎం రేవంత్ రెడ్డి సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. సినీ పరిశ్రమకు ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. పరిశ్రమ అభివృద్ధికి, ఇండస్ట్రీ సమస్యల పరిష్కారానికి ప్రజా ప్రభుత్వ సహకారం ఉంటుందన్నారు. రాష్ట్ర అభివృద్ధిలో సినీ పరిశ్రమ సామాజిక బాధ్యతతో ఉండాలని చెప్పారు. మహిళల భద్రత, డ్రగ్స్ వ్యతిరేక ప్రచారంలో చొరవ చూపాలన్నారు. టెంపుల్, ఎకో టూరిజం ప్రమోట్ చేయాలని సూచించారు. పెట్టుబడుల విషయంలోనూ సినీ పరిశ్రమ సహకరించాలన్నారు. అన్ని అనుమతులుఉంటేనే సినీ ఇంవెంట్లు నిర్వహించుకోవాలని తెలిపారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం డైవర్షన్ పాలిటిక్స్

- కేసులతో భయపెట్టలేరని విమర్శలు
- ఇచ్చిన హామీలపై శ్రద్ధ పెట్టాలన్న వేముల



**నిజామాబాద్,డిసెంబర్26:** ఏడాది పాలనలోనే కాంగ్రెస్ పూర్తిగా విఫలమైందని, రాష్ట్రం అన్ని రంగాల్లో వెనుకబడిందని బాల్కొండ ఎమ్మెల్యే, మాజీమంత్రి వేముల ప్రశాంతరెడ్డి విమర్శించారు. ప్రస్తుతం రాష్ట్రంలో డైవర్షన్ పాలిటిక్స్ నడుస్తున్నాయే తప్ప ఏ రంగం పైనా శ్రద్ధ చూపడం లేదని ధ్వజమెత్తారు. కాంగ్రెస్‌కు సినీ హీరో అల్లు అర్జున్ మీద ఉన్న శ్రద్ధ ప్రజా సంక్షేమంపై లేదని మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయడంలో విఫలమైందని విమర్శించారు. రైతు భరోసా రాక, రుణమాఫీ రాక రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. రాబోయే రోజుల్లో ఈ ప్రభుత్వానికి ప్రజలే తగిన బుద్ధి చెప్తారని హెచ్చరించారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయలేని ప్రభుత్వాన్ని అడుగడుగునా నిలదీస్తున్నందుకే రేవంత్ సర్కారు అక్రమంగా కేసులు పెట్టిస్తున్నదని వేముల మండిపడ్డారు. కేసులతో తమ గొంతు నొక్కలేరని స్పష్టం చేశారు.కేటీఆర్‌పై నమోదు చేసిన కేసు రాజకీయ కక్ష సాధింపులో భాగమేనని గురువారం విమర్శించారు. ఈ రకమైన కాంగ్రెస్ దుశ్చర్యలు బీఆర్ఎస్ నేతల నైతిక స్థైర్యాన్ని దెబ్బతీయలేవని స్పష్టం చేశారు. కేటీఆర్ అంటే రేవంత్‌రెడ్డి ప్రభుత్వానికి వణుకు పుడుతున్నదని, ప్రజా సమస్యలపై ఆయన సాగిస్తున్న పోరాటాలకు భయపడి కేసులతో వేధిస్తున్నదని ధ్వజమెత్తారు. బీఆర్ఎస్ ప్రశ్నిస్తే తట్టుకోలేకపోతున్న కాంగ్రెస్ ప్రభుత్వం దబాయింపు ధోరణితో అక్రమ కేసులు పెడుతున్నదని ఆరోపించారు. రేవంత్‌రెడ్డి ప్రభుత్వ దుర్మార్గ విధానాలకు వ్యతిరేకంగా బీఆర్ఎస్ శ్రేణులు పోరాడుతాయని హెచ్చరించారు. ప్రజాస్వామ్యవాదులు అక్రమ కేసులు పెట్టడాన్ని ఖండించాలని ఞాజకీయంగా ఎదుర్కోలేని కాంగ్రెస్ ప్రభుత్వం బీఆర్ఎస్‌ను, కేసీఆర్‌ను లక్ష్యంగా చేసుకుని బనాయిస్తున్న కేసులను ప్రజలు గమనిస్తున్నారు. అసెంబ్లీలో చర్చకు ధైర్యం చేయలేని ముఖ్యమంత్రి.. క్రమ కేసులతో భయభ్రాంతులకు గురిచేయాలని చూడడం రాజకీయ అమాయకత్వం తప్ప మరొకటి కాదు. కేసీఆర్ సైనికులం, తెలంగాణ ఉద్యమ పోరాటం నుంచి పుట్టుకొచ్చిన మమ్మల్ని మీ చిల్లర వ్యూహాలు భయపెట్టలేవు. పోరాటం మాకు కొత్త కాదు.

# నూతన గృహ ప్రవేశం కార్యక్రమం లో పాల్గొన్న చెరుకు శ్రీనివాస్ రెడ్డి



**మన ప్రజా ప్రతినిధి తెలుగు దిన పత్రిక మెదక్ జిల్లా చేగుంట డిసెంబర్ 26,**
మెదక్ జిల్లా చేగుంట మండల కాంగ్రెస్ పార్టీ మైనారిటీ సెల్ అధ్య క్షులు తయా బ్, అక్బర్, కన్య రం గ్రామంలో నూతన గృహ ప్రవేశం కార్యక్రమ ంలో పాల్గొ న్న దుబ్బాక నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి ఈ కార్యక్ర మంలో చేగుంట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వడ్ల నవీన్ కుమార్ ఓబీసీ సెల్ అధ్యక్షులు అన్నం ఆంజనేయులు, ఎస్సీ సెల్ అధ్యక్షులు స్టాలిన్ నర్సింలు, ఎస్టీ సెల్ అధ్యక్షులు ఫకీర్ నాయక్, ట్రెజరర్ దొంతి రెడ్డి బాల్ రెడ్డి, దుబ్బాక నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు సయ్యద్ హుస్సే ముద్దీన్,చేగుంట మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మోహన్ నాయక్, ఉపాధ్యక్షులు సురేష్, సిద్దిపేట జిల్లా యూత్ కాంగ్రెస్ కార్యదర్శి వంశిందర్ రెడ్డి, అసెంబ్లీ యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు బోల్ల ప్రశాంత్, పద్మ రెడ్డి,సోలిపేట ప్రసాద్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల కమిటీ నాయకులు గోపాల్ రెడ్డి,బద్య నాయక్,సురేష్, సీనియర్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# సిపిఐ శత వసంత ఉత్సవాలలో వేలాది గా పాల్గొన్న వేంసూరు వాసులు



**వేంసూరు మన ప్రజాప్రతినిధి న్యూస్ డిసెంబర్ 26.**
సిపిఐ 100 వసంతాల వేడుకకు వేంసూరు మండలం నుండి తరలిన సిపిఐ శ్రేణులు సిపిఐ 100 వసంతాల ఖమ్మంలో భక్త రామదాసు కళాక్షేత్రంలో జరిగిన బహిరంగ సభకు వేంసూరు మండలం నుండి సిపిఐ శ్రేణులు భారీగా తరలి వెళ్లారు సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు దండు ఆదినారాయణ మహిళా సమైక్య డివిజన్ కన్వీనర్ ఎస్ కే రంజాన్ బి రామలక్ష్మి ఆధ్వర్యంలో రామలక్ష్మి ల ఆధ్వర్యంలో సుమారు 150 మంది తరలి వెళ్లారు ఖమ్మం పాత కలెక్టర్ కార్యాలయం నుండి ప్రదర్శనగా భక్త రామదాసు కళాక్షేత్రం వరకు సాగిన ఈ ర్యాలీలో పాల్గొన్నారు ఈ సందర్భంగా ఈ సభకు హాజరైన వారికి సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు దండు ఆదినారాయణ కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో ఎస్.కె రంజాన్ బి డివిజన్ మహిళా సమైక్య కన్వీనర్ వేంసూర్ మండల నాయకులు లాల్ మహమ్మద్ రామలక్ష్మి వెంకటేశ్వరరావు వెంకటమ్మ శ్రీను అంజమ్మ వెంకటేశ్వరరావు సీతమ్మ సత్యనారాయణ చెన్నారావు సుబ్బారావు సరోజిని తదితరులు పాల్గొన్నారు

# సత్తుపల్లి పట్టణంలో ఘనంగా సిపిఐ శత వసంత ఉత్సవాలు



**సత్తుపల్లి మన ప్రజాప్రతినిధి న్యూస్ డిసెంబర్ 26.**
సిపిఐ శత వసంత ఉత్సవాల వేడుకలు సత్తుపల్లి పట్టణంలో అంగరంగ వైభవంగా పార్టీ శ్రేణులు గురువారం నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు దండు ఆదినారాయణ హజరై జండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 100 ఏళ్ళ పోరాట చరిత్ర కలిగిన సిపిఐ పార్టీ ఉత్సవాలు నిర్వహిచుకోవటం ఆనందంగా ఉందన్నారు. 1925 డిసెంబర్ 26న కాన్పూర్లో బడుగు, బలహీన వర్గాలు, కార్మిక, కర్షకుల అభ్యున్నతి కోసం ఆవిర్భవించిన సిపిఐ పార్టీ ఎన్నో పొరాటాలు, ఉద్యమాలు చేసిందన్నారు. చాకలి ఐలమ్మ, దొడ్డి కొమురయ్య, బందగీ లాంటి ఎందరో సామాన్యులను సైతం సాయుధులుగా మార్చిందని, రావి నారాయణరెడ్డి, బద్దం ఎల్లారెడ్డి, ముగ్ధూం మోహియుద్దీన్ లాంటి ఎందరో త్యాగధనులు నిర్మించిన పార్టీ సిపిఐ అన్నారు. భారతదేశంలో మొట్టమొదటిగా సంపూర్ణ స్వాతంత్ర్యం కావాలని నినదించి పోరాడిన పార్టీ సిపిఐ పార్టీ అని, పార్టీపై అనేక రకాల కుట్ర కేసులు పెట్టి ఎన్ని నిర్బంధాలు వచ్చినా ఎందరో అమరవీరుల త్యాగఫలంతో ఈనాటికీ పేదలు, బడుగు, బలహీన వర్గాల కోసం నిరంతరం పోరాడుతున్న కమ్యూనిస్టు పార్టీ అజేయమైందని, ఈ భూ ప్రపంచం ఉన్నంత వరకూ కమ్యూనిస్టు పార్టీ ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పట్టణ కార్యదర్శి నిమ్మటూరి రామకృష్ణ మహిళా సమాఖ్య డివిజన్ కన్వీనర్ ఎన్.కె. రంజాన్ బి, సోషల్ మీడియా కన్వీనర్ అజయ్, యువజన సమాఖ్య నాయకులు హమీద్, వేంసూరు మండల నాయకులు షేక్ లాల్ మహ్మద్, రమేష్, తాపీ వర్కర్స్ యూనియన్ నాయకులు రహ్మతుల్లా తదితరులు పాల్గొన్నారు....

# నాగల్ గిద్దలో నామమాత్రపుగా ఈజీఎస్ ఆడిట్



**మన ప్రజా ప్రతినిధి నాగల్ గిద్ద మండల్ డిసెంబర్ /26/**సంగారెడ్డి జిల్లా నాగల్ గిద్ద మండలంలోని ముక్తాపూర్, మరి కొన్ని గ్రామాలలో మహాత్మ గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం గ్రామాల్లో ఉండే నీరు పేద కూలీలకు వంద రోజులు పని కల్పించాలని ఉద్దేశంతో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న (ఈజీఎస్) లో పంచాయతీ కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్లు, టెక్నికల్ అసిస్టెంట్ కుమ్మకై పనిచేసిన కులి రైతులకు డబ్బులు అందడం లేదు, ఎక్కడో హైదరాబాద్లో ఉండే ఉద్యోగాలు నిర్వహించే బడ బాబులకు మాత్రం 100 ఉపాధి హామీ కూలీలు అందుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. తాను ప్రగతి వనంలో సంవత్సరం నుండి పనిచేస్తున్న డబ్బులు అందకాకపోవడంతో జనాభాయి అనే ముక్తా పూర్ గ్రామానికి చెందిన మహిళా ఆవేదన వ్యక్తం చేశారు. అదేవిధంగా హైదరాబాదులో ఉండే వారి పేరు మీద డబ్బులు పడ్డాయని దానికి బాధ్యతగా టీఏ సోమేశ్, పంచాయతీ కార్యదర్శి కృష్ణ మాస్టర్లు తీసి కూలీలకు కాకుండా వారి మనసులో అకౌంట్లో డబ్బులు వేశారని వారి పైన చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు వాపోయారు. మాత్మ గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకంలో ప్రభుత్వం ఆడిట్ నిర్వహిస్తున్న గత నాలుగు రోజుల నుంచి నడుస్తున్న ఆడిట్ వచ్చినవారు పంచాయతీ ఆఫీసులో పంచాయతీ కార్యదర్శి, ఫీల్డ్ అసిస్టెంట్ లతో మాటలు కలుపుకుంటూ వారు ఇచ్చిన సమాచారం మాత్రమే ఆడిట్లో రాస్తున్నారని ప్రజలు తెలిపారు దీనికి సంబంధించిన పై అధికారులు దీని దృష్టిలో పెట్టుకొని కూలి నాలి చేసే నిరుపేద కుటుంబాలకు న్యాయం చేయాలని అధికారులు, ఫీల్డ్ అసిస్టెంట్లు , టెక్నిక్టికల్ అసిస్టల పైన కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు

## పాఠశాలను ఉపాధ్యాయుల సొంత డబ్బులతో పాఠశాలలోని క్లాస్ రూమ్లలో మెయిన్ బోర్డ్ రంగు రంగు పెయింటింగ్




నాగలి గిద్ద మండల కేంద్రంలోని ముక్తాపూర్ ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయుల ప్రోత్సాహం కంతో శిథిల అవస్థలో చేరిన పాఠశాలను ఉపాధ్యాయుల సొంత డబ్బులతో పాఠశాలలోని క్లాస్ రూమ్లలో మెయిన్ బోర్డ్ రంగు రంగు పెయింటింగ్ వేయించడం జరిగింది విద్యార్థుల ఆనందోత్సవాన్నింపడానికి రంగురంగుల బొమ్మలతో క్లాస్ రూముల్లో స్కూల్ వాతావరణంలో బొమ్మలు వేసి విద్యార్థులు సంతోషం నింపడం జరిగింది వాటితో పాటు దాతల సహకారంతో పాఠశాలలోని విద్యార్థులకు నోట్ బుక్స్ బ్యాగ్స్ పంపిణీ చేయడం జరిగింది ఈ కార్యక్రమాలను చూసి తల్లిదండ్రులు విద్యార్థులు సంతోషం వ్యక్తం చేశారు పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు బాబు శెట్టి ఉపాధ్యాయులు రమేష్ సంగమేశ్వర్ లింగమేశ్వర్ తెలపడం జరిగింది గ్రామస్తులు కూడా సంతోషం వ్యక్తం చేయడం జరిగింది వారికి అభినందించడం కూడా జరిగింది

# నిరుపేదలకు సీఎంఆర్ఎఫ్ ఆర్థిక భరోసా

వాసరి లింగారావు



**మన ప్రజా ప్రతినిధి కొండపాక మండల్** ఆపద కాలంలో ముఖ్యమంత్రి సహాయ నిధి నిరుపేదలకు అపన్నహస్తముగా నిలుస్తుందని కొండపాక మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు,రవీంద్రనగర్ మాజీ సర్పంచ్ వాసరి లింగారావు అన్నారు. గురువారం మండల పరిధిలోని దుద్దెడ గ్రామానికి చెందిన బసవరాజ్ పోచవ్వ కుటుంబానికి 60వేల రూపాయల చెక్కును అందివ్వగా జక్కుల లక్ష్మీ కుటుంబానికి 13వేల రూపాయల చెక్కులను గ్రామపంచాయతీ కార్యాలయం ముందు మాజీ సర్పంచ్ మహాదేవ్ గౌడ్, మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ గజవెల్లి సుదర్శన్, పిఎసిఎస్ డైరెక్టర్ బూర్గుల సురేందర్, మాజీ ఎంపీపీ పద్మ నరేందర్లతో కలసి అందజేశారు. ఈ సందర్భంగా లింగారావు మాట్లాడుతూ నిరుపేదల సంక్షేమమే ఆర్థిక అభ్యున్నతగా కాంగ్రెస్ పార్టీ లక్ష్యంగా పనిచేస్తుందని అన్నారు. అనంతరం మహాదేవ్ గౌడ్ మాట్లాడుతూ రాష్టంలో ముఖ్యమంత్రి సహాయ నిధి పేద ప్రజలకు ఎంతో తోడ్పడుతుందని, వారి కుటుంబాలకు ఆర్థిక తోటుబాటును అందిస్తుందని, అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం పేదల పక్షపాతి ఉంటూ నిరంతరం బడుగు బలహీన వర్గాల ప్రజల కోసం పనిచేస్తుందని అన్నారు. రాష్టంలో కొనసాగుతున్న ఇందిరమ్మ రాజ్యంలో పేదలకు ఎటువంటి కష్టాలు ఉండవని, సకల జనులకు అండగా నిలిచే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలన కొనసాగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కొండపాక మండల్ కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షులు కొమ్ము మల్లికార్జున్(మాదిగ), సోషల్ మీడియా కోఆర్డినేటర్ పంజా చిరంజీవి, దుద్దెడ కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు అఖిల్, ఆరేపల్లి శ్రీనివాస్, ఇందిరమ్మ కమిటీ సభ్యులు రాజు, కనకారావు, ఆరేపల్లి భాస్కర్, నరేందర్,నర్సింలు, రాజు తదితరులు పాల్గొన్నారు.

# జవహర్ నగర్ బాలాజీ నగర్ శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయంలో ఘనంగా మండల పూజ మహోత్సవం

## మేయర్ శాంతి, ఆలయ కమిటీ చైర్మన్ డిప్యూటీ మేయర్ రెడ్డి శెట్టి శ్రీనివాస్ గుప్తా, శంకర్ గౌడ్, శ్రీకాంత్ యాదవ్

**మన ప్రజా ప్రతినిధి తెలుగు దినపత్రిక మేడ్చల్ జవహర్ నగర్** జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని బాలాజీ నగర్ శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయంలో మండల పడిపూజ కార్యక్రమం ప్రధాన అర్చకులు చంద్రశేఖర్ శర్మ ఆధ్వర్యంలో పూజా కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ రెడ్డి శెట్టి శ్రీనివాస్ గుప్త, ఆలయ ప్రధాన కార్యదర్శి జమాల్పూర్ నవీన్ కుమార్, ముఖ్యఅతిథిగా మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ శాంతి కోటేష్ గౌడ్, మరియు మాజీ సర్పంచ్ కరింగులశంకర్ గౌడ్, జవహర్ నగర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మల్లెపూలశ్రీకాంత్ యాదవ్, కిరణ్, దేవేందర్ రెడ్డి, గుండ బిక్షపతి, రెడ్డి శెట్టి మహేష్, సింగన్న గారి బాలరాజ్, శ్రీనాథ్‌కార్పొరేటర్లు శ్రీనివాస్ రెడ్డి, లలిత యాదవ, కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు కోట్ల చెన్నా రెడ్డి, రంగా శ్రీమన్నారాయణ, సిద్దేశ్వర గురుస్వామి, శ్రీశైలం గురుస్వామి, నరేష్ స్వామి, సంతోష్ గౌడ్ స్వామి,సుధాకర్ గౌడ్ స్వామి, రాజశేఖర్ గురుస్వామి,ఉడుత సంతోష్ గుప్తా గురుస్వామి, భజన బృందం సదా చారి గురుస్వామి





మరియు బ్రహ్మచారి గురుస్వామి, అధిక సంఖ్యలో మహిళలు మరియు భక్తులు పాల్గొని స్వామివారిని మనసారా స్మరించుకొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు

# ఘనంగా సిపిఐ శత వార్షికోత్సవాల వేడుకలు ప్రారంభం

## అరుణ పతకాన్ని ఆవిష్కరించిన ధనుంజయ నాయుడు



**నేరేడుచర్ల (మన ప్రజా ప్రతినిధి దినపత్రిక )**సిపిఐ పార్టీ శత వార్షికోత్సవాలను అరుణ పతాకాన్ని ఆవిష్కరించి నేరేడుచర్లలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం సూర్యాపేట జిల్లా ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయ నాయుడు ప్రారంభించారు.. సిపిఐ సుదీర్ఘమైన పోరాటాలతో భారత స్వాతంత్రం తరువాత పార్లమెంటులో ప్రధాన ప్రతిపక్షంగా పని చేసిందని హైదరాబాద్ సంస్థాన రాచరిక ఫ్యూడల్ పాలన బద్దలు కొట్టి భారత యూనియన్ లో విలీనం చేయడంలో ప్రధాన పాత్ర పోషించిందని భూ సంస్కరణలను ఎజెండాలోకి తెచ్చి భాషా ప్రయుక్త రాష్ట్రాలకోసం పోరాడి సాధించిందని ఆయన అన్నారు ఎన్నో పోరాటాలు చేసి సాధించుకున్న దేశ స్వతంత్రం ఈరోజు అంబానీ అధానీ ల పాలవుతుందని కార్పొరేట్ శక్తులకు దేశ సంపదను అప్పనంగా కేంద్రంలోని ఎన్డీఏ ప్రభుత్వం కట్టబెడుతోందని దేశంలో ఆర్ఎస్ఎస్ నియంత్రణలో ఉన్న బిజెపి ఫాసిస్టు పాలన కొనసాగిస్తున్నదని ప్రభుత్వ రంగాన్ని ప్రైవేటు రంగానికి అమ్మివేస్తుందని పౌర హక్కులను కలరాస్తున్నదని నియంతృత్వ పాలన కొనసాగిస్తున్నదని కార్మికులు సుధీర్ఘ పోరాటాల ద్వారా సాధించకున్న సౌకర్యాలు హక్కులు రిజర్వేషన్లు వీటిని రద్దు చేస్తున్నదని ప్రజాస్వామ్యం ప్రమాదంలో పడిపోయిందని రాజ్యాంగ సంస్థలు తమ పార్టీ అనుబంధ సంఘాలుగా మార్చి అధికార చేస్తున్నదని వీటికి వ్యతిరేకంగా సమరశీల పోరాటాలు ఐక్య ఉద్యమాలు చేయాల్సి ఉన్నదని అందువల్ల సిపిఐ కార్యకర్తలు గర్వకారణ మైన గత చరిత్రను గమనంలో ఉంచుకుని ప్రజా సమస్యల మీద సమరశీల పోరాటాలు నడపాలని అందుకొరకు విశాలమైన వామపక్ష ప్రజాతంత్ర సెక్యులర్ ఐక్యత సాధించాలని భారతదేశాన్ని ఫాసిస్టుల నుండి రక్షించుకోవాలని ఆయన కోరారు ఈ కార్యక్రమంలో పట్టణ సిపిఐ కార్యదర్శి కత్తి శ్రీనివాసరెడ్డి,మహిళా సమాఖ్య జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఏ లక్ష్మి ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు చిలక రాజు శ్రీను ఏఐటియుసి మండల అధ్యక్షుడు ఊదర వెంకన్న ఏఐఎస్ఎఫ్ నాయకుడుకొమ్రరాజు వెంకట్, కత్తి వెంకటరెడ్డి గైగుళ్ళ శ్రీరాములు, వినయ్, పరికే భరత్ పానుగంటి మహేష్, బెజవాడ ధనమూర్తి, కల్లూరు సైదాచారి, ఉల్లెందుల దుర్గయ్య పాల్గొన్నారు

# జవహర్ నగర్ 9వ డివిజన్ సంతోష్ నగర్ లో ఇందిరమ్మ ఇండ్ల సర్వే



**మన ప్రజా ప్రతినిధి తెలుగు దినపత్రిక మేడ్చల్ జవహర్ నగర్** జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధి లోని 9వ డివిజన్ సంతోష్ నగర్ కాలనీలో ఇందిరమ్మ ఇళ్ల సర్వేను పరిశీలించిన ఓబీసీ సెల్ అధ్యక్షుడు గజ్వేల్ శంకర్ ఈ సందర్భంగా గజ్వేల్ శంకర్ మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామి ప్రకారం 6 గ్యారంటీలను ఒక్కొక్కటిగా అమలు చేసుకుంటూ ప్రభుత్వం ముందుకెళ్తుంది అన్నారు. ఇప్పటికే మున్సిపల్ కార్పొరేషన్ ప్రతి డివిజన్ లో 7 మందితో ఇందిరమ్మ కమిటీలు వేసినట్లు తెలిపారు. సర్వే ఆధారంగా అర్హులైన ప్రతి ఒక్కరికి కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ ఇల్లు ఇస్తుందని ఈ సందర్భంగా తెలియజేశారు.

# తెలంగాణ గ్రామీణ బ్యాంకులో ఏపీజీవీబీ విలీనం



**నేరేడుచర్ల ( మన ప్రజా ప్రతినిధి దినపత్రిక ):** తెలంగాణ గ్రామీణ బ్యాంకులో ఏపీజీవీబీ బ్యాంక్ విలీనం అవుతున్నాయని నూతన సంవత్సరం నుంచి తెలంగాణ గ్రామీణ బ్యాంక్ సేవలను సద్వినియోగం చేసుకోవాలని మేనేజర్ సిద్దార్థ అన్నారు. గురువారం మండల కేంద్రమైన నేరేడుచర్ల లో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ప్రభుత్వం బ్యాంకుల విలీనంలో భాగంగా ఒకే రాష్ట్రానికి ఒకే గ్రామీణ బ్యాంకు ఏర్పాటులో భాగంగా నాణ్యమైన సేవలు అందించేందుకు సాంకేతికపరంగా మార్పుల కోసం ఈనెల 28 నుండి 30 వరకు బ్యాంకు సేవలను నిలిపివేయునట్లు తెలిపారు. ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంకు ఇకనుండి తెలంగాణ గ్రామీణ బ్యాంకుగా మార్పు జరుగుతుందన్నారు.ఈ మార్పులో భాగంగా తెలంగాణలోని 493 బ్రాంచీలు 9 రీజినల్ ఆఫీసులు తెలంగాణ గ్రామీణ బ్యాంకులో విలీనం కానున్నాయని ఆయన పేర్కొన్నారు. ఖాతాదారులు అత్యవసర సేవలను ఈనెల 27 వరకు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.బ్యాంకుకు సంబంధించి ఖాతాదారులకు ఏమైనా సందేహాలు ఉంటే బ్యాంకులో సంప్రదించాలని కోరారు.ఈ సమావేశంలో ఫీల్డ్ ఆఫీసర్ శంకర్,క్యాషియర్ వెంకటేశ్వర్లు,ఆఫీస్ అటెండ్ వై సైదులు తదితరులు పాల్గొన్నారు.


# ఎర్రోళ్ల అరెస్ట్ ను ఖండించిన కుమార్ యాదవ్

**మన ప్రజా ప్రతినిధి కొండపాక మండల్..**
మాజీ ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్, బలహీన వర్గాల నేత, తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న విద్యార్థి నాయకుడు ఎర్రోళ్ల శ్రీనివాస్ అరెస్ట్ ను తీవ్రంగా ఖండించారు బిఆర్ఎస్ కొండపాక మండల అధ్యక్షుడు నూనె కుమార్ యాదవ్. గురువారం దుద్దెడ గ్రామంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రేవంత్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఇచ్చిన హామీలు నెరవేర్చలేక డైవర్షన్ రాజకీయాలు చేయడంలో భాగంగా పది రోజుల కు ఒకరిని అరెస్టు



చేసుకుంటూ మీడియాను, ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారన్నారు.తెలంగాణ ఉద్యమంలో ప్రాణానికి సైతం తెగించి పోరాడిన నేత ఎర్రోళ్ల శ్రీనివాస్ అని అలాంటి నేతను అక్రమ కేసులతో అరెస్టు చేస్తే బెదిరే నాయకుడు ఎర్రోళ్ల శ్రీనివాస్ కాదన్నారు .గత పది సంవత్సరాల బిఆర్ఎస్ పాలనలో తెలంగాణ రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ గా ఎర్రోళ్ల శ్రీనివాస్ దృష్టికి వచ్చిన ప్రతి సమస్యను పరిష్కరించి కమిషన్ కె వన్నె తేచ్చిన నేత డాక్టర్ ఎర్రోళ్ల శ్రీనివాస్ అని అన్నారు. పది సంవత్సరాల బిఆరెస్ పాలనలో, నేడు ప్రతిపక్షంలో కూడా కెసిఆర్ అప్పగించిన ఏ పని అయినా సమర్థవంతంగా నిర్వహించడంలో దిట్టా అయిన శ్రీనివాస్ ను ఓర్వలేకనే రేవంత్ రెడ్డి ప్రభుత్వం తప్పుడు కేసులు బనాయించి అక్రమంగా అరెస్టులు చేస్తున్నారని అన్నారు.శ్రీనివాస్ పైన లేనిపోనీ కేసులు పెట్టి అరెస్ట్ చేయడాన్ని కాంగ్రెస్ పార్టీ చేతగాని తనం అన్నారు. ఈ కార్యక్రమంలో యువజన విభాగం అధ్యక్షులు చిక్కుడు భాను, ఎస్సి సెల్ అధ్యక్షులు పల్లె బాబు, ఎస్టీ సెల్ అధ్యక్షులు కెమ్మసారం శ్యామ్, మైనార్టీ నాయకులు ముగ్ధుమ్ తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ రాజ్యమంటే.. ఇళ్లల్లోకి పోలీసులు దొంగల్లా చొరబడి అరెస్టులు చేయడమా..? : పల్లె రవికుమార్ గౌడ్



**హైదరాబాద్ :** విద్యార్థి ఉద్యమ నేత, ఎస్సీ, ఎస్టీ కమిషన్ మాజీ చైర్మన్ డాక్టర్ ఎర్రోళ్ల శ్రీనివాస్ అరెస్ట్‌ను బీఆర్ఎస్ నేత పల్లె రవికుమార్ గౌడ్ తీవ్రంగా ఖండించారు. ఇందిరమ్మ రాజ్యమంటే ప్రజల కోసం పనిచేసే వారి ఇళ్లల్లోకి పోలీసులే దొంగల్లా చొరబడి అరెస్టులు చేయడమా? అని ఆయన ప్రశ్నించారు. సమయం, సందర్భం లేకుండా.. ఎప్పుడంటే ఎప్పుడు అరెస్టులు చేయడం ఏంటని నిలదీశారు. ఎర్రోళ్ల శ్రీనివాస్ విద్యార్థి నాయకుడిగా తెలంగాణ కోసం నిజాయితీ, నిబద్ధతతో కొట్లాడినవాడు. బహుజనుల అభ్యున్నతి కోసం ఆరాటపడే యోధుడు అని రవికుమార్ గౌడ్ పేర్కొన్నారు.ఇచ్చిన హామీలను అమలు చేయకుండా సబ్బండ వర్గాలకు చేసిన వంచనను ప్రశ్నిస్తున్న ప్రతిపక్ష నేతలను అరెస్టు చేయడమే ప్రజా పాలననా? ఎలాంటి నోటీసులు ఇవ్వకుండా అరెస్టు చేయడం ఏంటి? అరెస్టు చేసిన డాక్టర్ ఎర్రోళ్ల శ్రీనివాస్‌ను వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నట్లు పల్లె రవి కుమార్ గౌడ్ పేర్కొన్నారు.

## ప్రజా పాలనలో అర్ధరాత్రి అరెస్టులు ఏంటి..? కాంగ్రెస్ ప్రభుత్వంపై కేతిరెడ్డి వాసుదేవరెడ్డి ఫైర్



**హైదరాబాద్ :** బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు, ఎస్సీ ఎస్టీ కమిషన్ మాజీ చైర్మన్ ఎర్రోళ్ల శ్రీనివాస్ అక్రమ అరెస్టును తీవ్రంగా ఖండిస్తున్నట్లు పార్టీ సీనియర్ నాయకులు డాక్టర్ కేతిరెడ్డి వాసుదేవరెడ్డి పేర్కొన్నారు. ప్రజా పాలనలో అర్ధరాత్రి, అప రాత్రి, తెల్లవారకముందే అరెస్టులు చేయడం ఏందీ? అని ప్రశ్నించారు. ఎర్రోళ్ల శ్రీనివాస్ ఏమైనా బందిపోటా? ఉగ్రవాదా? గజ దొంగనా? అని నిలదీశారు.ప్రశ్నించే గొంతులను అరెస్టు చేయడమే ప్రజా పాలననా? అని ప్రశ్నించారు. ప్రజాస్వామ్య పద్ధతిలో వ్యవహరించడం ఈ ప్రభుత్వంలో లేనట్టు కనిపిస్తుంది? నిజంగా నేరం చేసి ఉంటే ముందుగా నోటీసులు ఇవ్వండి? అరెస్టు చేయాలంటే అరెస్ట్ వారెంట్ చూయించండి? ఇవేమి లేకుండా ఉగ్రవాది లెక్క తెల్లవారకముందే ఇంటికి వచ్చి పట్టుకెళ్ళడం ఇదెక్కడి ప్రజాస్వామ్యం? ప్రజాస్వామ్యక వాదులందరూ ఖండించాల్సిన అరెస్ట్ ఇది కేతిరెడ్డి పేర్కొన్నారు.ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తే ఇచ్చిన హామీలు అమలు చేస్తేలేవని ప్రజల పక్షాన నిలబడితే అరెస్టులు చేయడము ప్రజా పాలనలో కామన్ అయిపోయింది. అరెస్టులతో బెదిరింపులతో ప్రశ్నించే గొంతులను నొక్కలేరు ఇది ప్రజాస్వామ్యం ప్రజాస్వామ్యంలో అన్యాయం జరిగితే ప్రశ్నించే హక్కు ప్రతి ఒక్కరికి ఉంది. తెలంగాణ రాష్ట్రంలో అన్యాయాలు, అక్రమాలు, దోపిడీలు, బ్లాక్‌మెయిల్ దందాలు రాష్ట్రంలో శరమాములైపోయాయి.

తస్మాత్ జాగ్రత్తగా ఉండాల్సిన సమయం. ఈ సమయములో ప్రజలంతా ఏకధాటిపై ఉండి అన్యాయం ఎదిరించాల్సిందే. న్యాయం కోసం పోరాడాల్సిందే. ఆ పాత్ర పోషిస్తున్న బీఆర్ఎస్ పార్టీ శ్రేణులపై అక్రమ కేసులు, అరెస్టులు, గొంతు నొక్కడాలు ప్రభుత్వానికి అలవాటుగా మారిపోయింది. అక్రమ అరెస్టులకు భయపడేది లేదు ప్రజల పక్షాన నిలబడతాం.. నిలదీస్తాం.. కొట్లాడుతాం. అరెస్టు చేసిన డాక్టర్ ఎర్రోళ్ల శ్రీనివాసులను వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాని కేతిరెడ్డి వాసుదేవ రెడ్డి పేర్కొన్నారు.

## కోడిగుడ్లతో బీజేపీ ఎమ్మెల్యేపై దాడి



**హైదరాబాద్ :**కర్ణాటక మాజీ మంత్రి, రాజరాజేశ్వరి నగర్ ఎమ్మెల్యే, బీజేపీ నేత మునిరత్న నాయుడి పై కొందరూ గుర్తు తెలియని వ్యక్తులు కోడిగుడ్లతో దాడి చేశారు. అత్యాచారం కేసులో అరెస్ట్ అయ్యి మునిరత్న బెయిల్ మీద బయటకి వచ్చిన విషయం తెలిసిందే. అయితే నేడు వాజ్‌పేయి శతజయంతి ఉత్సవాల్లో భాగంగా.. లక్ష్మీనగర్‌లో నిర్వహించిన వేడుకలో మునిరత్న పాల్గొన్నారు.ఈ వేడుక అనంతరం మునిరత్నం తిరిగి వెళుతుండగా.. కొందరు వ్యక్తులు అత డిపై గుడ్లతో దాడి చేశారు. ప్రస్తుతం ఇందుకు సంబంధించిన ఫొటోలు వైరల్‌గా మారాయి. మరోవైపు ఈ ఘటనలో ముగ్గురు వ్యక్తులను అదు పులోకి తీసుకున్నట్లు పోలీసులు తెలిపారు. ఈ ఘటనపై మునిరత్న స్పందిస్తూ.. కర్నాటక డిప్యూటీ సీఎం డీకే.శివకుమార్ అతని తమ్ముడు నన్ను చంపడానికి కుట్ర పన్నారని ఆరోపించాడు.

## ప్రాణాంతక వ్యాధితో పోరాడుతున్న సిరియా మాజీ అధ్యక్షుడి భార్య.. బతికే ఛాన్స్ 50 శాతమే..!

**హైదరాబాద్ :**సిరియాలో తిరుగుబాటుదళాల ఆక్రమణతో అధికారం కోల్పోయిన మాజీ అధ్యక్షుడు బషర్ అల్ అసద్ దేశం విడిచి పారిపోయిన విషయం తెలిసిందే. ప్రస్తుతం కుటుంబ సభ్యులతో కలిసి ఆయన రష్యాలో ఆశ్రయం పొందుతున్నారు. ఈ నేపథ్యంలో ఆయన వ్యక్తిగత జీవితానికి సంబంధించి పలు సమస్యలు ఎదుర్కొంటున్నట్లు తెలిసింది. మొన్నటికి మొన్న అసద్ నుంచి భార్య అస్మా అసద్ విడాకులు కోరుకుంటున్నట్లు అంతర్జాతీయ మీడియా నివేదించిన విషయం తెలిసిందే. తాజాగా అస్మా అసద్ ప్రాణాంతక వ్యాధితో పోరాడుతున్నట్లు తెలిసింది.అస్మా అల్ అసద్ గత కొంత కాలంగా లుకేమియా బాధపడుతున్న విషయం తెలిసిందే. ప్రస్తుతం ఈ వ్యాధి తీవ్రమైనట్లు తెలుస్తోంది. రష్యాలోని రహస్య ప్రదేశంలో ఐసోలేషన్‌లో ఉంటూ చికిత్స పొందుతున్నట్లు అంతర్జాతీయ మీడియా వెల్లడించింది. ఆమె పరిస్థితి ప్రస్తుతం విషమంగా ఉన్నట్లు పేర్కొంది. ఆమె బతికే అవకాశం 50/50 మాత్రమే ఉందని సదరు కథనాలు నివేదిస్తున్నాయి.కాగా, అస్మా అల్ అసద్ లుకేమియా బారిన పడినట్లు ఈ ఏడాది మేలో అప్పటి సిరియా అధ్యక్ష కార్యాలయం ప్రకటించిన విషయం తెలిసిందే. 'సిరియా ప్రథమ పౌరురాలు అస్మా లుకేమియా బారినపడినట్లు వైద్య పరీక్షల్లో తేలింది' అని సిరియా ప్రెసిడెంట్ ఆఫీస్ తన ప్రకటనలో పేర్కొన్నది. లుకేమియా అనేది తెల్లరక్త కణాల్లో వచ్చే ఒక ప్రమా దకరమైన ఇన్‌ఫెక్షన్ అని వెల్లడించింది. కాగా, ఆమె 2019లో రొమ్ము క్యాన్సర్ బారిన పడిన విషయం తెలిసిందే. ఏడాదిపాటు చికిత్స పొందిన అనంతరం కోలుకున్నారు. ఆ తర్వాత నాలు గేళ్లు తిరగకుండానే లుకేమియా బారినపడ్డారు.అస్మా ఇంగ్లాండ్ రాజధాని లండన్‌లో సిరియన్ తల్లిదండ్రులకు 1975లో జన్మించారు. అక్కడే పుట్టి పెరిగారు. 2000 సంవత్సరంలో సిరి యాకు వచ్చారు. అదే ఏడాది డిసెంబర్‌లో అసద్‌తో అస్మా వివాహం జరిగింది. అప్పటి నుంచి ఆమె ఆ దేశ మొదటి మహిళగా కొనసాగుతున్నారు.



## గాజా దాడిలో అయిదుగురు జర్నలిస్టులు మృతి



**గాజా:** గాజా స్ట్రిప్‌పై ఇజ్రాయిల్ అటాక్ చేసింది. నుసైరత్ ఏరియాలో ఆ దాడి జరిగింది. ఆ ఘటనలో అయిదుగురు జర్నలిస్టులుమృతిచెందారు. వాహనంలో ప్రయాణిస్తున్న వారిపై ఇజ్రాయిల్ అటాక్ చేసింది. అల్ అవద్ ఆస్పత్రి గేట్ల వద్ద బాంబు దాడి జరిగింది. ఎరుపు రంగు అక్షరాలతో ప్రెస్ అని రాసి ఉన్న వాహనంపై అటాక్ జరిగింది. పాలస్తీనా ఛానల్ అల్ కుద్స్ టుడేకు చెందిన జర్నలిస్టులు ఆ వాహనంలో ఉన్నట్లు తెలిసింది. వాహనం పూర్తిగా ధ్వంసమైన ఫోటోను రిలీజ్ చేశారు.


# ముంబైలో 13వేల జీతగాడు.. కానీ గర్ల్‌ఫ్రెండ్‌కు 4బీహెచ్‌కే ఫ్లాట్ గిఫ్ట్ ఇచ్చాడు



**ముంబై:** మహారాష్ట్రకు చెందిన స్పోర్ట్స్ కాంప్లెక్స్‌లో కంప్యూటర్ ఆపరేటర్‌గా చేస్తున్న హర్షల్ కుమార్ అనే వ్యక్తి భారీ మోసానికి పాల్పడ్డాడు. 13 వేల జీతం తీసుకునే ఆ వ్యక్తి.. అక్రమ రీతిలో 21 కోట్లు సంపాదించాడు. ఆ డబ్బుతో అతను లగ్జరీ కార్లు కొన్నాడు. ఇంకా తన గర్ల్‌ఫ్రెండ్‌కు 4బీహెచ్‌కే ఫ్లాట్‌ను గిఫ్ట్‌గా ఇచ్చాడు. వివరాల్లోకి వెళ్తే.. ఛత్రపతి సంభాజినగర్‌లోని స్పోర్ట్స్ కాంప్లెక్స్‌లో కాంట్రాక్టు స్టాఫ్‌గా చేస్తున్న హర్షల్ కుమార్ అక్రమార్జనకు తెగించాడు. అతనితో పాటు ఉద్యోగం చేసే యశోదా శెట్టిని పోలీసులు అరెస్టు చేశారు. ఆమె భర్త బీకే జీవన్‌ను కూడా అదుపులోకి తీసుకున్నారు.23 ఏళ్ల హర్షల్ చాలా చాకచక్యంగా డబ్బును కాజేశాడు. స్పోర్ట్స్ కాంప్లెక్స్‌కు చెందిన ఓ పాత లెటర్‌హెడ్ ద్వారా బ్యాంకుకు ఈమెయిల్ చేశాడు. అకౌంట్‌తో లింకున్న ఈమెయిల్ అడ్రాసును మార్చాలని కోరాడు. స్పోర్ట్స్ కాంప్లెక్స్ అకౌంట్‌తో సరిపోయే రీతిలో ఉన్న కొత్త ఈమెయిల్ అకౌంట్ ఓపెన్ చేశాడు. కేవలం ఒక్క అక్షరం తేడా ఆ అకౌంట్ తెరిచాడు. స్పోర్ట్స్ కాంప్లెక్స్ బ్యాంక్ అకౌంట్‌తో లింకున్న ఆ అడ్రస్‌తో .. లావాదేవీలకు అవసరమైన ఓటీపీలను హర్షల్ ఓపెన్ చేసేవాడు. ఇంటర్నెట్ బ్యాంకింగ్ సౌకర్యాన్ని యాక్టివేట్ చేశాడు. జూలై ఒకటి నుంచి డిసెంబర్ 7వ తేదీ వరకు బ్యాంకు ఖాతా నుంచి 21.6 కోట్లు కాజేసి వాటిని 13 బ్యాంకు అకౌంట్లకు ట్రాన్స్‌ఫర్ చేశాడు.ఆ డబ్బుతో అతను 1.2 కోట్లు ఖరీదైన బీఎండబ్ల్యూ కారు కొన్నాడు. 1.3 కోట్లతో మరో ఎస్‌యూవీ తీసుకున్నాడు. 32 లక్షల ఖరీదైన బీఎండబ్ల్యూ బైక్ కూడా కొన్నాడు. ఛత్రపతి సంభాజినగర్ విమానాశ్రయం వద్ద ఉన్న విలాసవంతమైన 4 బీహెచ్‌కే ఫ్లాట్‌ను గర్ల్‌ఫ్రెండ్‌కు గిఫ్ట్‌గా ఇచ్చినట్లు పోలీసులు విచారణలో గుర్తించారు. ఈ కేసులో మరికొంత మంది ఉంటారని పోలీసులు భావిస్తున్నారు. డబ్బు లావాదేవీలకు చెందిన ఇతర అకౌంట్లను పరిశీలిస్తున్నారు. లగ్జరీ కార్లను ఇప్పటికే సీజ్ చేశారు. స్పోర్ట్స్ కాంప్లెక్స్ అకౌంట్లో అక్రమాలు జరుగుతున్నట్లు ఓ అధికారి గుర్తించి ఫిర్యాదు ఇవ్వడంతో హర్షల్ బాగోతం బయటకు వచ్చింది.

ప్రధాన నిందితుడు హర్షల్ ప్రస్తుతం పరారీలో ఉన్నాడు. మరో ఇద్దర్ని ఇప్పటికే అరెస్టు చేశారు. కొన్ని బంగారు ఆభరణాలను కూడా స్వాధీనం చేసుకున్నారు.

# సీఎం రేవంత్ ఫ్లెక్సీలు తీస్తుండగా షాక్ కొట్టి ఇద్దరు యువకులు మృతి



**మెదక్ :** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిన్న మెదక్ జిల్లాలో పర్యటించిన సంగతి తెలిసిందే. ఏడుపాయల ఆలయంతో పాటు మెదక్ చర్చిని రేవంత్ రెడ్డి సందర్శించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, అభిమానులు.. రేవంత్ రెడ్డికి స్వాగతం పలుకుతూ భారీగా ఫ్లెక్సీలు, కటౌట్లు ఏర్పాటు చేశారు.అయితే సీఎం రేవంత్ రెడ్డి పర్యటన ముగిసిన అనంతరం కొల్చారం మండలం కిష్టాపూర్ గ్రామంలో ఈ ఫ్లెక్సీలను తొలగిస్తుండగా ఘోరం జరిగింది. ఫ్లెక్సీలను తొలగిస్తున్న సమయంలో ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్‌తో ఇద్దరు యువకులు మృతి చెందారు. ఫ్లెక్సీ పూర్తిగా మంటలకు దగ్ధమైంది. ఆ ఇద్దరు యువకులు కూడా పూర్తిగా కాలిపోయారు. మృతదేహాలు నల్లగా మారిపోయాయి. మృతులను కిష్టాపూర్ గ్రామానికి చెందిన అక్కం నవీన్ (22), పసుల ప్రశాంత్ (23) గా గుర్తించారు. మృతుల నివాసాల్లో విషాదఛాయలు అలుముకున్నాయి.ఈ ప్రమాద ఘటనపై సమాచారం అందుకున్న పోలీసులు కిష్టాపూర్ గ్రామానికి చేరుకున్నారు. మృతదేహాలను స్వాధీనం చేసుకుని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. పోలీసుల రాకతో కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా స్థానికులు పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. మృతుల కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేశారు.

## రెచ్చిపోతున్న పేకాట రాయుళ్లు

# కోడి పందాలు, నేరేడు చర్ల లో

**- జూదర్ల అడ్డ... నేరేడుచర్ల గడ్డ**
**-ఇక్కడ అన్ని సౌకర్యాలు కల్పించబడ్డాయి**
**-చింద్రమౌతున్న చిన్న చిన్న కుటుంబాలు**
**-రోజురోజుకు నేరేడుచర్ల మండల కేంద్రంలో పేకాట , కోడిపందాలు లాంటి జూదాలు పెరిగిపోతున్నాయి**
**-ఈజీ మనకి అలవాటు పడ్డ కొంతమంది వ్యక్తులు ఈ జూదాల వైపు ప్రయాణం కొనసాగిస్తున్నారు...**
**- వీరి వ్యసనాన్ని**
**ఇదే అదునుగా భావించిన కొంతమంది పేకాట కోడి పందేల వ్యాపారులు సామాన్య కుటుంబాలను చింద్రం చేస్తున్నారు - భార్యల ఒంటిమీద పుస్తెలతాళ్లు తాకట్టు పెట్టి జూదాల వైపు మొగ్గు చూపుతున్నారు... -ఈ జూదాల కోసం అత్యధిక వడ్డీలకు అప్పులు తెచ్చుకొని చేతులు కాల్చుకుంటున్నారు... - ఈ ఆటలాడించే వారు మాత్రం కోట్ల రూపాయలు కూడగట్టుకుని విలాస జీవితం కొనసాగిస్తున్నారు.....**








**మనప్రజాప్రతినిధి//నేరేడుచర్ల,**
నేరేడుచర్ల మండలంలోని మారుమూల గ్రామాల్లో సైతం కోడిపందాలు, పేకాట జోరుగానే కదం తొక్కుతున్నాయి. పలు ప్రాంతాల నుండి కాక జిల్లాల నుండి కూడా పందెపురాయిళ్లు , క్షణాల్లో సమాచారాన్ని తెలుసుకునే నెట్వర్క్ ను ఏర్పాటు చేసుకున్నట్లు సమాచారం పోలీసులు వస్తున్నట్టు అనుమానం వస్తే క్షణాల్లో మకామును అప్పటికప్పుడే వేరే ప్రదేశానికి మారుస్తున్నారు పందెపురాయిళ్లు రోజుకు లక్షల్లోనే చేతులు మారుతున్న టు సమాచారం నిత్యం ఏదో ప్రాంతంలో కోడిపందాలను నిర్వహిస్తున్నట్లు సమాచారం ఈ పందాలకు కొందరు స్థానికంగా బ్రోకర్ గా నిర్వహిస్తున్నట్లు సమాచారం ఉంది అధిక వడ్డీలకు అప్పులు చేసి యువత అప్పుల పాలవుతున్నారు అంతేకాక ఈ పందాల వల్ల ఘర్షణలు పెరిగి మరలా చరిత్ర పునరావృతం అవుతుందేమోనని ఆందోళన ను స్థానికులు వ్యక్తం చేస్తున్నారు ఇప్పటికైనా సంబంధిత అధికారులు పటిష్టమైన నిఘాని వేసి పందాల వల్ల తీవ్రంగా నష్టపోతున్నారని ఆరోపణలు ఉన్నాయి ఇప్పటికైనా సంబంధిత అధికారులు పటిష్టమైన నిఘా వేసి వీటిని కట్టడి చేయాలని సామాన్య ప్రజలు కోరుకుంటున్నారు

# బీమాకు తగ్గుతున్న గిరాకీ.. ఏటేటా పడిపోతున్న కొత్త పాలసీ కవరేజీలు



**హైదరాబాద్ :** ఓవైపు దేశంలో 'అందరికీ బీమా' లక్ష్యంతో భారతీయ బీమా నియంత్రణ, అభివృద్ధి ప్రాధికారిక సంస్థ (ఐఆర్‌డీఏఐ) ముందుకెళ్తుంటే.. మరోవైపు ఏటేటా పాలసీలు తీసుకునేవారి సంఖ్య క్షీణిస్తున్నది. 2047కల్లా ప్రతీ భారతీయునికి బీమా ఉండాలన్నది బీమా రంగ రెగ్యులేటర్ ఐఆర్‌డీఏఐ ఆశయం. కానీ గత రెండు ఆర్థిక సంవత్సరాల తీరును చూస్తే.. ఇది నెరవేరడం అంత ఈజీ కాదని స్పష్టమైపోతున్నది. అవును.. ఐఆర్‌డీఏఐ 2023-24 వార్షిక నివేదికలోని వివరాలను చూస్తే ఇంతే మరి.గత ఆర్థిక సంవత్సరం (2023-24) దేశంలో ఇన్సూరెన్స్ పెనెట్రేషన్ (జీడీపీలో వార్షిక ప్రీమియంల నిష్పత్తి) 3.7 శాతానికి పరిమితమైంది. అంతకుముందు ఆర్థిక సంవత్సరం (2022-23) ఇది 4 శాతంగా ఉండటం గమనార్హం. ఇక 2021-22లోనైతే 4.2 శాతంగా నమోదైంది. దీంతో ఏండ్లు గడుస్తున్నకొద్దీ కొత్త పాలసీలు అంతకంతకూ పడిపోతున్నాయన్నమాట. ఏటేటా ఇన్సూరెన్స్ కంపెనీలు వసూలు చేస్తున్న బీమా ప్రీమియంల ఆధారంగా ఈ బీమా పెనెట్రేషన్‌ను అంచనా వేస్తారన్న విషయం తెలిసిందే.జీవిత బీమాలో..జీవిత బీమాను తీసుకోవడంలో చాలామంది అంతగా ఆసక్తి చూపట్లేదని తాజా ఐఆర్‌డీఏఐ రిపోర్టు ఆధారంగా తేటతెల్లమవుతున్నది. ఈ ఏడాది మార్చి 31తో ముగిసిన సంవత్సర కాలంలో లైఫ్ ఇన్సూరెన్స్ పెనెట్రేషన్ వృద్ధిరేటు 2.8 శాతానికి తగ్గుముఖం పట్టింది. అంతకుముందు ఏడాదిలో ఇది 3 శాతంగా ఉన్నది. ఇక నాన్-లైఫ్ కవరేజీలు 1 శాతంతో స్థిరంగా ఉన్నాయి. దీంతో దేశంలో బీమా వ్యాప్తికి మరింతగా కృషి చేయాలని బీమా రంగ సంస్థలకు ఐఆర్‌డీఏఐ పిలుపునిచ్చింది. వచ్చే 23 ఏండ్లలో (2047 నాటికి) దేశంలోని మొత్తం జనాభాకు బీమా సదుపాయం ఉండేలా శ్రమించాలన్నది.పెరిగిన తలసరి ప్రీమియంగత ఆర్థిక సంవత్సరం తలసరి బీమా ప్రీమియం 95 డాలర్లకు పెరిగింది. అంతకుముందు ఇది 92 డాలర్లే. నాన్-లైఫ్ ఇన్సూరెన్స్‌లో 22 నుంచి 25 డాలర్లకు పెరగగా.. లైఫ్ ఇన్సూరెన్స్‌ల్లో 70 డాలర్లుగానే ఉన్నది. కాగా, 2016-17 నుంచి ఏటా తలసరి బీమా ప్రీమియంలు పెరుగుతూనే ఉన్నట్టు ఐఆర్‌డీఏఐ చెప్తున్నది. ఇదిలావుంటే గత ఏడాది ప్రపంచ బీమా నమోదులో వృద్ధి 7 శాతంగా ఉన్నది. జీవిత బీమాలో 2.9 శాతంగా, జీవితేతర బీమా పాలసీల్లో 4.1 శాతంగా ఉన్నట్టు అంచనా.ఇక 2023లో ప్రపంచ తలసరి బీమా ప్రీమియం 889 డాలర్లుగా ఉన్నది. అమెరికా, దక్షిణ కొరియా, బ్రిటన్‌లలో ఇన్సూరెన్స్ పెనెట్రేషన్ వరుసగా 11.9, 11, 9.7 శాతాలుగా ఉన్నాయి. దక్షిణాఫ్రికాలోనూ 11.5 శాతం నమోదవడం విశేషం.